TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 35 | ఆదివారం 31 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## నలుగురు డిప్యూటీ సీఎంలకు డీకే విముఖత..

కర్ణాటక ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనతో విభేదించినట్టు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తన నిర్ణయాన్ని ఆయన కేంద్ర అధిష్ఠానానికి తెలియజేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో చాలామంది సీనియర్లు ఉన్నందున కొందరిని మాత్రమే ఉపముఖ్యమంత్రులుగా ఎంపిక చేయడం వల్ల పార్టీ శ్రేణులో అసంతృప్తి తలెత్తవచ్చని పార్టీకి ఆయన వివరించినట్టు తెలుస్తోంది.

వార్త 2లో

## పలు జిల్లాల్లో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి..



### షెడ్యూల్ విడుదల..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జూన్ 1న ఆదిలాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. జూన్ 3న రంగారెడ్డి జిల్లా కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం కోహెడలో 239 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో మార్కెట్‌ను నిర్మించనుంది.




వార్త 2లో



## ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు.


2

## కాళేశ్వరం మరమ్మతులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: దత్తాత్రేయ



హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని విమర్శించారు.

వార్త 2లో



2

## మండు టెండలో నిరాహార దీక్ష ప్రారంభించిన మనోజ్ జారంగే

## బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్



2

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలిస్తున్నారు.




## సుమన్ మాటల వెనక కుట్ర కేసీఆర్‌ది: ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

బీఆర్ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

2

## మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు కాంగ్రెస్ మోసం చేసింది: కెటిఆర్



2

చూస్తుండగానే రెండున్నరేళ్లు అయిపోయిందని, కాంగ్రెస్ చేసేందేమీ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ముషీరాబాద్ కశీష్ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కెటిఆర్ హాజరయ్యారు. పార్టీ సభ్యత్వం, సర్ తదితర అంశాలపై శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలన్నారు ఏమైంది? అని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు.

## రెండు గంటలు చర్చలు..సంతకం చేయని ట్రంప్



హైదరాబాద్:

పశ్చిమాసియాలో శాంతి చర్చలపై ఊగిసలాట కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏక పక్ష డిమాండ్లతో ట్రంప్ ఇరాన్ ను లొంగతీసుకోవాలని శతవి ధాల ప్రయత్నాలు చేస్తున్నాడు. యూఎస్ అనుకూల డిమాండ్‌ల పత్రంపై తాము ఎట్టి పరిస్థితుల్లో సంతకాలు చేయబోమని ఇరాన్ స్పష్టం చేసింది. తాజా గా అమెరికా వైట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో ఇరాన్‌తో ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా తుది ఆమోదం తెలపలేదు. ఇరాన్‌తో ఒప్పందంపై చర్చించేందుకు, తుది నిర్ణయం తీసుకునేందుకు ట్రంప్ వైట్‌హౌస్ సిచ్యువేషన్ రూమ్‌లో తన సలహాదారులతో సమావేశమ య్యారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు జరిగింది. అయినప్పటికీ ఆ ఒప్పం దంపై ట్రంప్ ఇప్పటివరకు అధికారికంగా సంతకం చేయడం గానీ, తుది ఆమోదం ప్రకటించడం గానీ జరగలేదు. ఈ డీల్‌పై సంతకం చేయకుండానే ట్రంప్ అక్కడి నుంచి వెళ్లిపోయారని సీఎన్ఎన్ కథనం వెలువరించింది.కాగా, ట్రంప్ ఈ డీల్‌పై పూర్తి సంతృప్తిగా లేరట. ఇరాన్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా అది అమెరికాకు మేలు చేసిదిగా ఉండాలని, అధ్యక్షుడు ట్రంప్‌ను సంతృప్తిపరచాలని, అప్పుడే ఆయన తుది ఆమోదం తెలుపుతారని వైట్‌హౌస్ అధికారి తెలిపారు.



2

## రాజస్థాన్‌లో భారీ ఇసుక తుపాను...

రాజస్థాన్‌లోని పలు జిల్లాలను శనివారం శక్తిమంతమైన ఇసుక తుపాను ముంచెత్తింది. దట్టమైన ధూళి మేఘాలు ఆకాశాన్ని కమ్మేయడంతో వాతావరణం ఒక్కసారిగా అంధకారంగా మారింది. ఇసుక తుపాను అనంతరం భారీ వర్షం కురిసింది. ఈ తుపాను ప్రభావం చురు జిల్లాపై అధికంగా కనిపించగా, బికనీర్, శ్రీ గంగానగర్ జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది.

# పలు జిల్లాల్లో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి.. షెడ్యూల్ విడుదల..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జూన్ 1న ఆదిలాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. జూన్ 3న రంగారెడ్డి జిల్లా కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం కోహెడలో 239 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో మార్కెట్‌ను నిర్మించనుంది. ఆ తర్వాత అదే రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటిస్తారు. రాత్రికి సోమశిలలో బస చేయనున్నారు. జూన్ 4న జూరాల, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పనులను పరిశీలిస్తారు. నార్లాపూర్, వట్టెం, ఏదుల రిజర్వాయర్లను సందర్శించి పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారు. జూన్ 5న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలకు బస్సులను రేవంత్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. రూ.199 కోట్లతో కొనుగోలు చేసిన 553 బస్సులను మహిళలకు అందించనున్నారు. కాగా, మహిళా సంఘాలకు బస్సులు అందించి, వాటిని తెలంగాణ ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది.






# నలుగురు డిప్యూటీ సీఎంలకు డీకే విముఖత..

## మంత్రివర్గంలో వీరికి ఛాన్స్

బెంగళూరు: అన్వేషనేత్రం ప్రతినిధి

కర్ణాటక ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనతో విభేదించినట్టు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తన నిర్ణయాన్ని ఆయన కేంద్ర అధిష్ఠానానికి తెలియజేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో చాలామంది సీనియర్లు ఉన్నందున కొందరిని మాత్రమే ఉపముఖ్యమంత్రులుగా ఎంపిక చేయడం వల్ల పార్టీ శ్రేణులో అసంతృప్తి తలెత్తవచ్చని పార్టీకి ఆయన వివరించినట్టు తెలుస్తోంది.

### సీఎల్పీ సమావేశం

సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడంతో కర్ణాటకలో అధికార పంపకాలకు సంబంధించిన ఒప్పందంపై చాలాకాలంగా వినిపిస్తున్న ఊహాగానాలకు తెరపడింది. జూన్ 3న డీకే శివకుమార్.. కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఏర్పాటు, పార్టీ సంస్థాగత



పునర్నిర్మాణంపై సీనియర్ నేతలతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు కూడా సాగిస్తోంది. ఈ నేపథ్యంలో కీలకమైన కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ (సీఎల్పీ) సమావేశం శనివారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో సీఎల్పీ నేత ఎన్నిక జరుగుతుంది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తుమకూరు నుంచి నేరుగా సీఎల్పీ సమావేశానికి రానున్నారు. ఇటీవలే కన్నుమూసిన మాజీ మంత్రి కె.వెంకటరమణప్పకు నివాళులర్పించేందుకు ఆయన తుమకూరు వెళ్లారు.

### కొద్ది మందితోనే డీకే ప్రమాణస్వీకారం

జూన్ 3న డీకే శివకుమార్‌తో పాటూ కొద్ది మంది మంత్రులే ప్రమాణస్వీకారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నారు. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. కర్ణాటక అసెంబ్లీలో 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలుంటుంది.

### పరిశీలనలో కీలక మంత్రులు

మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. వారిలో ఎంబీ పటేల్, జి.పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్ పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్‌ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ఆధారంగానే మంత్రివర్గం తుది కూర్పు ఉంటుందని చెబుతున్నారు.

# కాళేశ్వరం మరమ్మతులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: దత్తాత్రేయ

పెద్దపల్లి జిల్లా: అన్వేషనేత్రం ప్రతినిధి

హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# మండుటెండలో నిరాహార దీక్ష ప్రారంభించిన మనోజ్ జారంగే

ముంబై: అన్వేషనేత్రం ప్రతినిధి

మరాఠా కోటా కార్యకర్త మనోజ్ జారంగే పాటిల్ మరోసారి నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. మహారాష్ట్రలోని జల్నా జిల్లా అంతర్వాలి సరతి గ్రామంలో మండుటెండల మధ్య ఆయన శనివారంనాడు నిరసన దీక్షకు కూర్చున్నారు. ఆయన చేసిన డిమాండ్లపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్చలు సాగిస్తుండటంతో పాటు వాటిని సానుకూలంగా పరిశీలించగలమని శుక్రవారం రాత్రి హామీ ఇచ్చింది. అయినప్పటికీ తమకిచ్చిన హామీల అమలులో ఎడతెరిపి లేకుండా జాప్యం జరుగుతూ వస్తోందంటూ ఆయన దీక్షకు దిగారు.అంతర్వాలి సరతి గ్రామానికి చేరుకున్న జలవనరుల శాఖ మంత్రి రాధాకృష్ణన్ విఖే-పాటిల్ నిరసన దీక్షను విరమించాల్సిందిగా మనోజ్ జారంగేను కోరారు. కీలక డిమాండ్లు నెరవేర్చేందుకు మరింత సమయం ఇవ్వాలని ప్రభుత్వం తరపున ఆయన కోరడంతో తొలి విడత చర్చలు విఫలమయ్యాయి. దీంతో మంచినీళ్లు, ఆహారం లేకుండా, మండుటెండను కూడా లెక్కచేయకుండా బహిరంగ ప్రదేశంలో జారంగే నిరసన దీక్షకు దిగారు. నిరసన ప్రదేశాన్ని ఎండ, ప్రమాదాల నుంచి రక్షణనిచ్చే ప్రదేశానికి మార్చాలని మంత్రి చేసిన విజ్ఞప్తిని కూడా ఆయన తోసిపుచ్చారు.గత ఏడాది ముంబై ఆజాద్ మైదానంలో నిరాహార దీక్ష సందర్భంగా తనకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంపై మనోజ్ జారంగే అసంతృప్తితో ఉన్నారు. మరాఠా రిజర్వేషన్ ప్రక్రియ కింద కుంబి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. నెలలోగా సతారా గెజిట్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం పది నెలలుగా జాప్యం చేస్తోందని, ఇలా ఎంత కాలం వేచిచూడాలని నిలదీశారు. కుంబీ పూర్వ చరిత్రను ధ్రువీకరించే 58 లక్షల నమోదులను హైదరాబాద్ గెజిట్ నుంచి సేకరించారని, ధ్రువపత్రాలను ఎందుకు జారీ చేయలేదని ప్రశ్నించారు. సతారా గెజిట్ అమలుకు గవర్నమెంట్ రిజల్యూషన్ (జీఆర్)ను ప్రభుత్వం జారీ చేయాలని, మరాఠా కమ్యూనిటీ నుంచి అర్హులైన అప్లికెంట్లకు కుల సర్టిఫికెట్, ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరాకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.అణుకేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉందీ అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న సమాచారం నడుమ అక్కడి పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారు. నిఘా వర్గాల, కేంద్ర పారామిలిటరీ దళాలతో సమన్వయంతో అన్ని జిల్లా యూనిట్స్ హైఅలర్ట్‌లో ఉంటున్నాయి. ఇక గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులందరూ ఉన్నత విద్యావంతులు కావడంతో పోలీసులు వైట్ కాలర్ ఉగ్రవాదంపై కూడా గట్టి నిఘా పెట్టారు.

# బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలిస్తున్నారు.

### ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు: బాల్క సుమన్

పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు.

### బాల్క సుమన్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌లో వివరాలు..

బాల్క సుమన్‌పై 326(ౠ), 351(3), 353(1)(ఎ), తీ/ష55, తీ/ష 61(2)(ఖ), ఎఅం 4 జూ‌ఎజూజూఖ కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.



# మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు కాంగ్రెస్ మోసం చేసింది: కెటిఆర్

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

చూస్తుండగానే రెండున్నరేళ్లు అయిపోయిందని, కాంగ్రెస్ చేసేందేమీ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ముషీరాబాద్ కశిష్ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కెటిఆర్ హాజరయ్యారు. పార్టీ సభ్యత్వం, సర్ తదితర అంశాలపై శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలన్నారు ఏమైంది? అని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ అయిందని, మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు మోసం చేసిందని విమర్శించారు. నూరు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారని, 420 హామీలు ఏమయ్యాయి? అని కెటిఆర్ ప్రశ్నించారు. పహిల్వాన్ అయినా మూడు నెలల్లోనే పిల్లలు పుట్టిస్తారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారని, మరి 30 నెలల్లో కూడా పిల్లలు పుట్టించనోడిని ఏమనాలి? అని నిలదీశారు. తెలంగాణలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి రెండున్నర లక్షలు వస్తాయని చెప్పారని, రెండున్నర లక్షలు వచ్చిన ఒక్క కుటుంబాన్ని చూపిస్తావా రేవంత్ అని చురకలంటించారు. మూడు పంటలకు రైతుబంధు ఇస్తా అన్నారని ఏమైంది? అని రైతులకు 34 హామీలు ఇచ్చారని నెరవేర్చారా? అని ప్రశ్నించారు. జిహెచ్‌ఎంసిలో రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లయినా కట్టారా? అని ఎన్ని ఇండ్లు కూలగొట్టారని? అని గుంపు మేస్త్రీనని చెప్పుకుంటాడని, కట్టేటోడు మేస్త్రీ గానీ, కూలగొట్టేటోడు మేస్త్రీ ఎట్లా అవుతారని ప్రశ్నించారు. హైడ్రా పేరు మీద పేదల ఇండ్లు కూల్చారని మానసిక క్షోభకు గురిచేశారని కెటిఆర్ మండిపడ్డారు.

# సుమన్ మాటల వెనక కుట్ర కేసీఆర్‌ది: ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని బాల్క సుమన్ ఆరోపించారు. ఆయన మాటలకు కౌంటర్ గా ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ స్పందించారు. సుమన్ అరెస్ట్ కావడానికి కారణం ఆయన మాటలేనని వెంకట్ అన్నారు.గాంధీభవన్ లో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ...'బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన మాటలే కారణం. సుమన్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ కుట్ర ఉంది. మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి. సామాన్య ప్రజలు తిరిగే రైళ్లపై మీకు ఎందుకు అంత అక్కసు. రైళ్లలో తిరిగేది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలే. మీకు ఓట్లేయలేదని పెదలపై కోపమా?. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనూ నిరసన కార్యక్రమాలు చేశాను. మేం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేశాము' అని వెంకట్ అన్నారు.'కేసీఆర్ ఒకయానికి డ్రగ్ శాఖ ఇచ్చాడు. మరొకరికి పిచ్చోడిలా వాగే శాఖ ఇచ్చాడు. సుమన్‌కి రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చాడు. బీఆర్ఎస్ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. సుమన్ లాంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టాలి' అంటూ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు.

# రాజస్థాన్‌లో భారీ ఇసుక తుపాను...

హైదరాబాద్ :

రాజస్థాన్‌లోని పలు జిల్లాలను శనివారం శక్తిమంతమైన ఇసుక తుపాను ముంచెత్తింది. దట్టమైన ధూళి మేఘాలు ఆకాశాన్ని కమ్మేయడంతో వాతావరణం ఒక్కసారిగా అంధకారంగా మారింది. ఇసుక తుపాను అనంతరం భారీ వర్షం కురిసింది. ఈ తుపాను ప్రభావం చురు జిల్లాపై అధికంగా కనిపించగా, బికనీర్, శ్రీ గంగానగర్ జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది. సుమారు 30 నిమిషాల పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ తుపాను బీభత్సం సృష్టించింది. ఈ గాలులకు ఇసుక భారీగా కొట్టుకొచ్చి రోడ్లు, నివాస ప్రాంతాలను కప్పేసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రహదారులపై కొన్ని అడుగుల మేర ఇసుక పేరుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి.తుపాను సమయంలో దారి కనిపించక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. శ్రీ గంగానగర్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటడం అక్కడి తీవ్ర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టంపై గానీ జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లోనూ బికనీర్, షెఖావతి ప్రాంతాల్లో ఇలాంటి వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

# జిల్లా గవర్నర్ పెళ్లిరోజు వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా

### 400 మంది ఉపాధి కూలీలకు అల్పాహారం--

### వృద్ధాశ్రమంలో అన్నదానం,పండ్ల పంపిణీ

### డయాబెటిస్ అవగాహన కరపత్రాల పంపిణీ








**నకిరేకల్/నల్లగొండ,మే 30 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ శ్రీ రేపాల మదన్ మోహన్, శ్రీమతి విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా గవర్నర్ స్వగ్రామమైన మండలంలోని మంగళపల్లి గ్రామంలో క్లబ్ ఉపాధ్యక్షులు బచ్చుపల్లి మునీందర్ రావు దాతృత్వంతో 'ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్' కార్యక్రమం కింద 400 మందికి పైగా ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా డయాబెటిస్ వ్యాధి నివారణ, నియంత్రణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం తాటికల్ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించి, పండ్లను పంపిణీ చేశారు.

క్లబ్ అధ్యక్షులు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, వృద్ధాశ్రమం చైర్మన్ ఎన్. రామ్మోహన్ రావు, క్లబ్ మాజీ అధ్యక్షులు బచ్చుపల్లి ప్రకాశ్ రావు, కార్యదర్శి సూర్యచందర్ రావు, కోశాధికారి అండెం వెంకన్నతో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. "పెళ్లిరోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మేలు చేయాలనే సందేశాన్ని జిల్లా గవర్నర్ దంపతులు అందిస్తున్నారని" పలువురు అభినందించారు.



ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు,టీపీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నిర్వహించిన దీూా, ూూా సమావేశంలోఎమ్ పి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ ఉ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కమిటీల నిర్మాణం, సభ్యత్వ నమోదు, సంస్థాగత వ్యవహారాలు మరియు రానున్న కార్యక్రమాలపై నాయకులతో కలిసి పని చేయాలని శ్రీ వేముల వీరేశం గారు సమీక్ష నిర్వహించారు.

పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పనిచేసి
కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి గురించి ప్రజల కు తెలియజేస్తూ
అన్ని వర్గాల మతాల ప్రజలకు
అందుబాటులో ఉంటూ
కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది.



# పేద యాదవ విద్యార్థులకు ఉన్నత విద్యే లక్ష్యం

### పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడమే శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ధ్యేయం

### మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

### డాక్టర్ వూర రామూర్తి యాదవ్




**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 30 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట: ప్రతి పేద యాదవ విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, వారి విద్యభివృద్ధికి తోడ్పడటమే శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, కౌన్సిలర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి లో 500 మార్కులు పైగా సాధించిన యాదవ విద్యార్థిని, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, నగదు పురస్కారం జనరల్ బాడీ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యే






సమాజాభివృద్ధికి మూలస్తంభమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా చదువులకు దూరం కాకూడదనే సంకల్పంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడానికిట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యంగా పేద, ప్రతిభావంతులైన యాదవ విద్యార్థులకు విద్యా సహాయం అందించడం, వారి ఉన్నత విద్య కోసం అవసరమైనమార్గదర్శకత్వం కల్పించడం ట్రస్ట్ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా తమ ప్రతిభతో దేశ, విదేశాల్లో రాణిస్తున్నారని, అలాంటి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని ప్రోత్సహించాలని కోరారు. శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని విద్యా, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. చదువు అనేది ఏ రంగంలోనైనా స్థిరపడటానికి దోహదపడుతుందని చదువు అనేది వ్యక్తులకు గౌరవాన్ని విజ్ఞానాన్ని, వివేకాన్ని సమాజంలో గుర్తింపుని ఇస్తుందన్నారు. శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ ద్వారా మూడేళ్లలో 277 విద్యార్థులకు గాను 9 లక్షల,88 వేల రూపాయలు అందజేశామని, ఏడాది 500 మార్కులకు పైగా సాధించిన 67 మంది విద్యార్థిని, విద్యార్థులకు 4,000 రూపాయల చొప్పున 2,లక్షల 52వేల రూపాయల నగదు పురస్కారంతోపాటు మెమొంటోలను అందజేశామని పేర్కొన్నారు. యాదవ సమాజంలోని దాతలు, ప్రముఖులు ముందుకు వచ్చి ట్రస్ట్ కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమాజ అభ్యున్నతికి విద్యతో పాటు సామాజిక చైతన్యం కూడా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో ట్రస్ట్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాల విస్తరణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయ సహకారాల అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. యాదవ్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోని తల్లిదండ్రులకు, సమాజాని కి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, శ్రీకృష్ణ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పోలెబోయిన నరసయ్య యాదవ్, కోశాధికారి మర్యాద సైదులు యాదవ్, టి యు డబ్ల్యూ జే య143 యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపల్లి రాము యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పిటిసిలు సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్, శీలం సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ గొడ్డేటి సైదులు యాదవ్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు జడల నాగరాజు యాదవ్, దొంగర మహేష్ యాదవ్, అల్లి నాగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.






నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సత్తయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు..






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# సేంద్రియ వ్యవసాయమే భవిష్యత్తుకు భరోసా



వ్యవసాయ రంగంలో అధిక దిగుబడుల కోసం రైతులు సంవత్సరాలుగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు. మొదట్లో మంచి ఫలితాలు ఇచ్చిన ఈ ఎరువులు ప్రస్తుతం భూమి సారవంతాన్ని దెబ్బతీస్తున్నాయని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూరియా, డిఎపి, పొటాష్ వంటి రసాయన ఎరువులను అధికంగా వాడటం వల్ల నేలలోని సహజ సూక్ష్మజీవులు నశించి, భూమి పోషక విలువలు తగ్గిపోతున్నాయి. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పంట దిగుబడులు తగ్గిపోవడం, నేల గట్టిపడటం, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం తగ్గిపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. భవిష్యత్తులో ఇదే పరిస్థితి కొనసాగితే వ్యవసాయం చేయడం కూడా ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువులు రైతులకు మేలు చేస్తున్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పశువుల ఎరువు, జైవామృతం, ఘన జీవామృతం, వెర్మీ కంపోస్ట్ వంటి సేంద్రియ పద్ధతులు భూమి సహజ సారాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండటంతోపాటు పంటలకు అవసరమైన పోషకాలు సహజంగా అందుతాయి.

రసాయన ఎరువుల ఖర్చు తగ్గడంతో రైతుల ఆర్థిక భారం కూడా తగ్గుతోంది. సేంద్రియ పద్ధతుల్లో పండిన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటం రైతులకు అదనపు లాభాలను తెస్తోంది. దేశంలో రసాయన ఎరువుల ధరలు క్రమంగా పెరుగుతుండటం రైతులపై అదనపు భారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ సబ్సిడీలు అందిస్తున్నప్పటికీ, దీని ద్వారా పెద్ద ఎత్తున లాభాలు కార్పొరేట్ ఎరువుల కంపెనీలకే చేరుతున్నాయని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. ఎరువుల కొరత, ధరల పెరుగుదలతో రైతులు అప్పుల బారిన పడుతున్నారు. మరోవైపు సేంద్రియ వ్యవసాయానికి సరైన ప్రోత్సాహం, మార్కెట్ సదుపాయాలు లేకపోవడం రైతులను నిరుత్సాహానికి గురిచేస్తోంది. ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు ప్రత్యేక పథకాలు అమలు చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడిన పంటలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కేన్సర్, చర్మవ్యాధులు, జీర్ణసమస్యలు, హార్మోన్ అసమతుల్యత వంటి సమస్యలు పెరుగుతున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. దీంతో ప్రస్తుతం ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్లో ప్రత్యేక డిమాండ్ ఏర్పడుతోంది. రైతులు కూడా భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. రైతులకు కన్నీళ్ళు, కష్టాలేనా..? సేంద్రియ ఎరువుల వినియోగాన్ని గ్రామీణ స్థాయి నుంచే రైతులకు విస్తృతంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని నిపుణులు, రైతు సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగంవల్ల భూమి సారవంతం తగ్గిపోవడం, పంట దిగుబడులు దెబ్బతినడం, ప్రజల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలను గ్రామాల స్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. సేంద్రియ ఎరువుల తయారీ, వినియోగ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తే భూమి ఆరోగ్యం కాపాడటంతో పాటు రైతుల ఖర్చులు కూడా తగ్గే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ప్రత్యేక పథకాలు, సబ్సిడీలు, మార్కెట్ సదుపాయాలు కల్పిస్తే రైతులు మరింతగా ఆ దిశగా ముందుకు వచ్చే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలం సేంద్రియ వ్యవసాయానికే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్టీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్టీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.

## కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

### చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

### గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**


## పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎన్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎన్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

### రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.






# కర్తవ్యానికి వీడ్కోలు.. సేవలకు సత్కారం

## రిటైర్డ్ పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ,మే 30 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

ప్రజల భద్రత కోసం దశాబ్దాల పాటు అంకితభావంతో సేవలందించిన పోలీసు అధికారులకు జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పాల్గొని రిటైర్డ్ ఎస్ఐ ఖలీలుద్దిన్ ఖాన్, ఏఎస్ఐలు మట్టయ్య, రమేష్, యాదగిరి, శేఖర్‌రెడ్డిలను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తించిన అధికారుల సేవలు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల రక్షణ కోసం పగలు, రాత్రి తేడా లేకుండా సేవలందించి, పూర్తి ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యతతో కూడిన సేవ అని పేర్కొన్న ఎస్పీ.. పదవీ విరమణ ఉద్యోగానికే పరిమితమని, పోలీసు కుటుంబంతో అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి అవసరం వచ్చినా జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిటైర్ అవుతున్న అధికారులు తమ సేవా కాలంలో చూపిన అంకితభావం యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులకు శాలువాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఏఓ శివప్రసాద్, ఎస్‌బీ సీఐ ఆదిరెడ్డి, ఆర్ఐ సంతోష్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, పోలీసు సిబ్బంది, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా పరిరక్షణ కమిటీ ధర్నా గోడ పత్రికలు,కరపత్రాల ఆవిష్కరణ

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 30 (అన్వేషనేత్రం):**

రోజురోజుకు కుంచించుకు పోతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని విద్యారంగ ప్రైవేటీకరణ కార్పొరేటీకరణను నియంత్రించాలని జూన్ 5వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిర పార్క్ వరకు జరిగే ర్యాలీ మరియు ధర్నాను జయప్రదం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు . విద్యా పరిరక్షణ కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న లతో కలిసి వారు సూర్యాపేట లో కరపత్రము మరియు గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో నిర్లక్ష్యం చేయబడ్డ విద్యారంగం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కూడా సమగ్ర విద్యాభివృద్ధి కొరకు చర్యలు చేపట్టిన దాఖలాలు కనబడడం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను కేటాయించి, ఖాళీలను భర్తీ చేసి ,మౌలిక వసతులు కల్పించాల్సింది పోయి, కొంతమంది విద్యార్థులకు మేలు చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ,స్కిల్ యూనివర్సిటీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో నూతన విద్యాలయాలను స్థాపించడం సరికాదన్నారు. ఈ విధమైనటువంటి విద్యారంగ విభజన ద్వారా సమాజంలో అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్యా రంగం పూర్తిగా కుంచించుకు పోయి ,ప్రైవేటు కార్పొరేట్ విద్యారంగం పెరిగే ప్రమాదం ఉందన్నారు. దీని ద్వారా బడుగు బలహీన వర్గాలకు, పేదలకు విద్య అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై జూన్ 5వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర ఉద్యమ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించిన విధంగా విద్యారంగానికి కనీసం గా 15% నిధులు కేటాయించాలని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు కళాశాలలు విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థాపన యత్నాలను విరమించుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ గా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి బిక్షం, డిటిఎఫ్ నాయకులు బొల్లెద్దు వెంకటేశ్వరరావు ,కొచ్చర్ల వేణు, మున్నూరు నాగన్న, నకిరేకంటి వెంకన్న,బి దేవేందర్,ఏ రాంసింగ్, బి క్రాంతి కుమార్ , ఫజల్



అబ్ ఖాన్ , ఎం.డి సాహెబ్ అలీ,దామల్ల వెంకన్న, వి సైదులు, ఐ యాదగిరి, జె అబ్రహం, కెనడి ,టిపిటిఎఫ్ నాయకులు శిరగాని యాకయ్య, శీను, పి వై ఎల్ బాధ్యులు రవి, పి డి ఎస్ యు విద్యార్థి సంఘ నాయకులు ఎర్రా అఖిల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ సభ్యులకు ఘన సన్మానం

## మోత్కూరులో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మందుల సామేలు, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత హాజరు

**మోత్కూరు/నల్లగొండ, మే 30 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా నియమితులైన కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతలకు మోత్కూరు పట్టణంలో ఘన సన్మానం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరై మహిళా కమిషన్ సభ్యులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. మహిళల హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం మహిళా కమిషన్ కీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ మహిళా కమిషన్ సభ్యులుగా నియమితులైన కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతలు మహిళల సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను









గ్రామస్థాయికి తీసుకెళ్లాలని కోరారు.నల్గొండ డీసీసీ అధ్యక్షుడు శ్రీ పున్న కైలాష్ నేత మాట్లాడుతూ మహిళలకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించడంలో మహిళా కమిషన్ పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం కమిషన్ మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు.అనంతరం మహిళా కమిషన్ సభ్యులుగా నియమితులైన కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాస్టర్ భానోత్ అనిల్ కు మాతృవియోగం పరామర్శించిన బిషప్ దుర్గం ప్రభాకర్ బ్రదర్ ఇరుగు సంసోను

సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 30 (అన్వేషనేత్రం): స్థానిక సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోనీ 1 వార్డు. కు చెందిన పాస్టర్ బానోత్ అనిల్ తల్లి బానోత్ చాంది (90) ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై క్రీస్తూ నందు తుదిశ్వాస విడిచారు ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి



బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి వారి కుటుంబం ఆదరణ కొరకు ప్రత్యేక ప్రార్థన చేసిన దైవజనులు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బానోత్ రంజా నాయక్ , టి. ఆర్. పి నాయకులు బానోత్ చాంప్ల,రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కొమ్ము హోసన్నా,పాస్టర్ దేవత్ రమేష్, పాల్వాయి అజయ్,బానోత్ ప్రమీల అనిల్,బానోత్ దానియేలు,బానోత్ దీవెన, శ్రీధర్ నాయక్, చిన్న రాయుడు,తదితరులు పాల్గొన్నారు.ల



నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సత్తయ్య గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..




తేది 01-06-2026 (సోమవారం) నాడు మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి జన్మదినం సందర్భంగా ఉదయం 08:00 గంటలకు అభిమానులు మరియు కాంగ్రెస్ కార్యకర్తల అధ్యర్యంలో నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది..

కావున అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ఇట్లు
వి వి టీమ్

# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## సూర్యాపేటలో 'స్నేహ' మాక్ పార్లమెంట్ లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే :30 (అన్వేషనేత్రం):**

కిశోర బాలికలు ఇలాంటి చక్కని అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'స్నేహ మాక్ పార్లమెంట్' కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించారు. ఈ ముగింపు వేడుకలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టుదల, వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్లతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని వివరించారు. అనంతరం బాలికలందరూ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలకు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన**

ఈ మాక్ పార్లమెంట్‌లో సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల నుండి 15-18 సంవత్సరాల వయస్సు గల 212 మంది కిశోర బాలికలు సభ్యులుగా పాల్గొన్నారు. జక్కలి రూప స్నేహ చంద్ర స్పీకర్‌గా వ్యవహరించిన ఈ సభలో బాలికలు ప్రజాస్వామ్య వ్యవస్థ, నాయకత్వ లక్షణాలు, మరియు సమాజంలోని పలు కీలక సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా కిశోర బాలికల ప్రగతి, సంఘాల స్థితిగతులు, బాలికల భద్రత, రక్షణ మరియు విద్య, బడి మానేసిన బాలికలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, ఓపెన్ స్కూల్ అవకాశాలు, పారిశుధ్యం, ఆరోగ్యం, ఐరన్ మాత్రలు, శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ, రవాణా సౌకర్యాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, 'స్నేహ' సంఘాల బలోపేతం పై చర్చించారు. సభలో బాలికలు తమ గ్రామాలు, పాఠశాలల్లోని




సమస్యలను గుర్తించి, ప్రజాప్రతినిధుల తరహాలోనే బాధ్యతలను అర్థం చేసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన అంశాలపై తీర్మానాలు చేశారు.

**ముగిసిన 99 రోజుల వారోత్సవాలు**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 25 నుండి ప్రారంభమైన వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మే 25న గ్రామ, మండల స్థాయిల్లో కొత్త ఐఎంఎస్ భవనాల శంకుస్థాపన, మే 27 సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభోత్సవం, జనరల్ బాడీ సమావేశాలు, మే 28న ఇంక్యుబేటర్ కార్యక్రమాల ప్రారంభం, రుణ మేళాలు, మే 29న జీవనోపాధి యూనిట్ల స్థాపన, సామాజిక సమీకరణ,

మే 30న ఉపాధి కార్యక్రమం, కిశోర బాలికల ముగింపు సభ (మాక్ పార్లమెంట్) నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఆర్. సన్యాసయ, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఇఓ అశోక్, డిడిడిటిఓ శంకర్, అడిషనల్ డీఆర్‌డీఓ ఎ. సురేష్, డీపీఎం, ఏపీఎంలు, సీసీలు, సఖి భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట

# అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో
# ఊహించని పరిణామం!?

**భారత క్రికెట్ జట్టు యువ పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జరిగిన ఒక ఊహించని పరిణామం ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అభిమానులను అలరించే ఈ స్పీడ్‌స్టర్, తాజాగా తన ఖాతా నుంచి ఏకంగా 200కు పైగా పోస్టులను తొలగించి అందరికీ పెద్ద షాక్ ఇచ్చాడు. క్రికెట్ ప్రపంచంలో అర్ష్‌దీప్ సింగ్ ఆటతీరుతో పాటు ఆయన చేసే వినోదాత్మక వీడియోలకు, రీల్స్‌కు విపరీతమైన ఆదరణ ఉంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా తోటి ఆటగాళ్లతో కలిసి సరదాగా వీడియోలు చేస్తూ అభిమానులతో పంచుకోవడం ఆయనకు అలవాటు.**

అయితే, తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ పేజీని పూర్తిగా ప్రక్షాళన చేశాడు. ప్రస్తుతం ఆయన ఖాతాలో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. అందులోనూ ఎక్కువ భాగం వివిధ వ్యాపార ప్రకటనలకు సంబంధించినవే కావడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ నెలలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో కలిసి అర్ష్‌దీప్ చేసిన ఒక ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. దాదాపు 15 మిలియన్లకు పైగా వీక్షణలు (వ్యూస్) సాధించిన ఆ అరుదైన వీడియోను సైతం అర్ష్‌దీప్ ఇప్పుడు తొలగించాడు. దీంతో ఆరాధ్య ఆటగాడికి అసలు ఏమైంది? ఎందుకిలా పాత జ్ఞాపకాలన్నింటినీ చెరిపేస్తున్నాడంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అర్ష్‌దీప్ సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా అది కాస్తా వివాదాలకు దారితీస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆయన విమాన ప్రయాణంలో ఉన్నప్పుడు తీసిన ఒక వీడియో తీవ్ర దుమారం రేపింది. ఆ వీడియోలో తోటి ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ ఈ-సిగరెట్ (వేపింగ్) కాలుస్తూ కెమెరాకు దొరికిపోయాడు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలకు దారితీయడంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్రంగా స్పందించింది. లీగ్ మ్యాచ్‌లు ముగిసేవరకు సోషల్ మీడియాలో ఎలాంటి వీడియోలు చేయకూడదంటూ అర్ష్‌దీప్‌ను గట్టిగా హెచ్చరించినట్లు సమాచారం. ఇదిలా ఉండగానే, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు అర్ష్‌దీప్ పంచుకున్న మరో వీడియో వివాదాన్ని మరింత పెద్దది చేసింది. తోటి ఆటగాడు తిలక్ వర్మ చర్మ రంగును ఉద్దేశిస్తూ 'ఓయ్.. అంధేరా' (చీకటి) అంటూ అర్ష్‌దీప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. జాతివివక్ష పూరిత వ్యాఖ్యల కిందకు ఇవి వస్తాయంటూ నెటిజన్లు అర్ష్‌దీప్‌పై మండిపడ్డారు. ఈ వరుస వివాదాల నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లపై కఠినమైన నిబంధనలు విధించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇకపై ఆటగాళ్లు తమ వ్యక్తిగత ఖాతాల నుంచి జట్టుకు సంబంధించిన ఎలాంటి వీడియోలను పోస్ట్ చేయకూడదని, ఏవైనా ఉంటే ఫ్రాంఛైజీ అధికారిక ఖాతాల ద్వారానే విడుదల చేయాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ మానసిక ఒత్తిడి వల్లే అర్ష్‌దీప్ తన పాత పోస్టులన్నింటినీ డిలీట్ చేసి ఉంటాడని నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ జట్టు ఆరంభంలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ తర్వాత వరుస ఓటములతో ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే.






# పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్
# అయ్యర్ గుడ్ బై..?

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం విచిత్రంగా ముగిసింది. తిరుగులేని ఆధిపత్యంతో ఆరంభంలో వరుసగా 7 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి సరికొత్త చరిత్రను లిఖించిన పంజాబ్.. ఆ తర్వాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో ఓడి ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.ఆఖరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై అద్వితీయమైన విజయాన్ని అందుకున్నా.. ప్లేఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. పంజాబ్ ఆశలను ముంబై ఇండియన్స్ చిదిమేసింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ముంబై ఓడిపోవడంతో పంజాబ్ ఇంటిబాట పట్టింది.అయితే ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్‌బై చెబుతాడనే ప్రచారం జోరు అందుకుంది. ఈ సీజన్‌ను ఉద్దేశించి అయ్యర్ చేసిన ట్వీట్ ఈ ప్రచారానికి బలం చేకూర్చుతుంది. ఈ సీజన్‌లో అయ్యర్ అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. కానీ ఆశించిన ఫలితాన్నిఅందించలేకపోయాడు. మూడు రోజుల తర్వాత పంజాబ్ నిష్క్రణపై శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.'

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# బాబీ డియోల్ బందర్ మూవీ

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, పాత్రల్లో మెరుస్తున్నారు.




# పెద్దిపై అసత్య ప్రచారం
## ఇద్దరు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

'పెద్ది'పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు సమాచారం. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా విషయంలో టీమ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. తాజాగా దీనిపై ఆన్‌లైన్ వేదికగా అసత్య ప్రచారం చేస్తోన్న ఇద్దరి వ్యక్తులను గుర్తించి వారిపై ఫిర్యాదు చేసింది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు 'పెద్ది'పై ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో నెగెటివిటీ క్రియేట్ చేస్తున్నట్లు టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆధారాలను సేకరించిన చిత్రబృందం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే చిత్ర నిర్మాతలు ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్న విషయం తెలిసిందే. సినిమా కాపీరైట్‌కు సంబంధించి చిత్ర నిర్మాణ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన మద్రాసు హైకోర్టు వెకేషన్ బెంచ్ తాజాగా మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఈ ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలు చేపట్టినట్లు అయింది. ఇప్పుడు ఇలా సోషల్ మీడియాలోనూ చిత్రబృందం యాక్టివ్‌గా ఉంటూ నిశితంగా పరిశీలించి నెగెటివిటీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది

# ఎపిక్ నుంచి
# ప్రియసఖి సాంగ్ విడుదల

'జీవితాన్ని మార్చేశావే బుజ్జి నెమలి.. స్వర్గంలోతు చూపించావే పూల కడలి' అంటూ వైష్ణవీ చైతన్యపై పొగడ్తలు కురిపిస్తున్నారు హీరో ఆనంద్ దేవరకొండ. వీరిద్దరూ ప్రధానపాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్'. మిడిల్‌క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా నుంచి 'ప్రియసఖి..' అంటూ సాగే పాటను టీమ్ విడుదల చేసింది. సురేశ్ బానిశెట్టి లిరిక్స్ రాయగా.. కేఎస్ హరిశంకర్ ఆలపించారు.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434